సజావుగా ధాన్యం సేకరణ

- దళారులకు నో చాన్స్
- రూట్ ఆఫీసర్లుగా వాలంటీర్లు
- కల్లాల నుంచి కాటా మిల్లుకు చేరే వరకు జాగ్రత్తలు
- అదనపు బాధ్యతలు
- నెలకు రూ.1500 పారితోషికం

అమరావతి,ఆంధ్రప్రభ: ధాన్యం సేకరణలో అక్రమా లకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రధానంగా దళారీలు.. మిల్లర్ల ప్రమేయం ఉండకూడదనేది ముఖ్యమంత్రి జగన్ ఉద్దేశ్యం. అందుకు అనుగుణంగా ఈ ఖరీఫ్ సీజన్ లో నూతన విధానాలకు శ్రీకా రం చుట్టనున్నారు. ధాన్యం సేకరణ పకడ్బందీగా నిర్వహిం చేందుకు ఈ - క్రాప్ బుకింగ్ తప్పని సరి చేయడం తో పాటు వెబ్‌ల్యాండ్‌లో తమ భూమి సర్వే నెంబర్ నమోదు చేసుకుని ఉండాలి. అలాగే ఈ ఏడాది ప్రత్యేక యాప్ నుంచికూడా రూపొందించారు. ఈనేథ్యంలోనే ఈఏడాది ఖరీఫ్‌లో ధాన్యం సేకరణ బాధ్యత గ్రామ వాలంటీర్లకు ప్రభుత్వం అప్పగిం చింది. ఏపీలో వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాలంటీర్ల వ్యవ స్థను తీసుకు వచ్చారు. ప్రభుత్వ పథకాలు ... గవర్న మెంట్ వ్యవహారాలు మొత్తంలో వాలంటీర్ల పాత్ర కీలకంగా మారింది. ధాన్యం సేకరణ బాధ్యతలు కూడా వారికే ఇవ్వ డంతో వారి ప్రాధాన్యం మరింత పెరిగినట్లయింది. రైతులు పండించిన ధాన్యం కల్లాల నుంచి ధాన్యం సేకరణ, తరలింపు నుంచి మిల్లర్ వద్దకు ధాన్యం చేర్చి రశీదు తీసుకునే వరకు గ్రా మ వాలంటీర్లు కీలకపాత్ర పోషించను న్నారు. గ్రామ వాలం టీర్లు సేకరించిన ధాన్యాన్ని తరలించే వాహనా నికి రూట్ ఆఫీసర్లుగా వ్యవహరించనున్నారు. రెగ్యు లర్ డ్యూటీలకు అదనంగా ధాన్యం సేకరణ చేపట్టే వాలంటీ ర్లకు ప్రభుత్వం నెలకు రూ.1500 పారితోషికంగా అందజేయ నుం ది. ధాన్యము సేకరణపై వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.

ఈ- క్రాప్, వెబ్‌ల్యాండ్‌లో భూమి సర్వే నెంబర్ నమోదు తప్పనిసరి

ధాన్యం సేకరణ చేయాలంటే భూయజమానులు తప్పనిసరిగా ఈ- క్రాప్, వెబ్‌ల్యాండ్‌లో తమ భూమి సర్వే నెంబర్ నమోదు చేసుకుని ఉండాలి. క్షేత్రస్థాయి వెరిఫికేషన్ సంబంధిత అధికారులు చేయాల్సి ఉంటుంది. అనంతరం ఎంఎస్‌పి ధరల గురించి రైతులకు అవగాహన కలిగించాలి. ధాన్యంలో తేమశాతం, క్వాలిటీ తనిఖీ కోసం సాంకేతిక నిపుణుల సహకారం తీసుకుంటారు. పిపిసి కూపన్లు రైతు భరోసా కేంద్రాల్లో జనరేట్ చేస్తారు. అనంతరం సేకరించిన ధాన్యాన్ని ప్యాక్ చేసేందుకు గన్నీ బ్యాగులు, రవాణా, రూట్ ఆఫీసర్లు కేటాయిస్తారు. సాంకేతిక నిపుణులు నాణ్యతను పరీక్షించిన అనంతరం ధాన్యం ఫోటోలను అప్‌లోడ్ చేయా ల్సి ఉంటుంది. ధాన్యం సేకరణకు వెళ్లే రవాణా వాహనం నెంబరు, వే బ్రిడ్జిల బరువును రూట్ ఆఫీసర్ల సమక్షంలో సరి చూస్తారు. అనంతరం బిల్లును జనరేట్ చేస్తారు. గన్నీ బ్యాగు ల్లో ధాన్యం నింపడం, ప్యాకిం గ్ చేయడం, మిల్లుకు రవాణా, ట్రక్కు, బరువును అధికారి ధ్రువీకరిం చిన అనంతరం వరి ధాన్యాన్ని అన్‌లోడ్ చేయడా నికి అనుమతి స్తారు. ధాన్యం మిల్లర్‌కు (కస్టోడియన్‌కు) అప్పజెప్పిన అనంతరం రైతుకు రశీదు ఇస్తారు. ఇదిలా వుండగా, 2022-23 ఖరీఫ్‌లో 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా ప్రభుత్వం ఆరు నెల ల పాటు నెల వారీ లక్ష్యాలను నిర్దేశించింది. అక్టోబ రులో 59 వేల మె ట్రిక్ టన్నులు, నవంబరులో 6.13 లక్షల మెట్రిక్ టన్నులు, డిసెంబ రులో 12.40 లక్షల మెట్రిక్ టన్నులు, 2023 జనవరిలో 8.80 లక్షల మెట్రిక్ టన్నులు, ఫిబ్రవరిలో 5.11 లక్షల మెట్రిక్ టన్నులు, మా ర్చిలో 3.97 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. పంట దిగుబడి రాక పోవడంతో అక్టోబ రు నెలలో నామమాత్రంగా ధాన్యం సేకరణ జరిగినట్లు సమాచారం. సేకరించిన ధాన్యాన్ని రైతుకు ఇష్టమైన మిల్లులో అమ్ముకునే వీలు లేకుండా ప్రభుత్వం సూచించిన మిల్లుకే తరలించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. ఇటీవల ప్రభుత్వం మిల్లర్లతో ఓ సమావేశం జరిపింది. తాము రైతులకు వ్యవసాయం చేసుకు నేందు కు పెట్టుబడులు పెట్టామని, తమకే ధాన్యం సరఫరా చేయకపోతే నష్టపోతామని మిల్లర్లు అధికారులకు తెలియ జేసినట్లు సమాచారం. కాగా సాధారణంగా అధికారుకు ధాన్యం సేకరణ బాధ్యతలు నిర్వహిస్తున్నప్పుడే.. సేకరణలో అనేక అవకతవకలు జరిగేవి. ఇప్పుడు నేరుగా వాలంటీర్లే చేస్తే.. రైతుల ప్రయోజనాలు కాపాడు కోవడం కష్టమన్న వాదన వినిపిస్తోంది. వాలంటీర్లు చేసే అక్రమా లకు ఎవరు బాధ్యత వహిస్తారు అన్నది మాత్రం క్లారిటీ లేదు.

పెట్రో కెమికల్స్ రంగంలో ఆంధ్రాయే టాప్

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: రసాయనాలు, పెట్రో కెమికల్స్ రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఛాంపియన్‌లా దూసుకుపో తోం దని ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో జరుగుతున్న 'ఇండియా కెమ్-2022 సదస్సు'లో పాల్గొన్న ఆయన కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయను కలిశారు. శాలువాతో ఆయన్ను సత్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 974 కి.మీ పొడవైన సముద్ర తీరం కల్గిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 'ఈస్టర్న్ గేట్ వే ఆఫ్ ఇండియా' మారిందని అన్నారు. ఈ నేపథ్యంలో పోర్ట్ ఆధారిత అభివృద్ధిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, పరిశ్రమలను నెలకొల్పేందుకు అవసరమైన ల్యాండ్ బ్యాంక్ సిద్ధంగా ఉందని అన్నారు. పెట్టుబడులకు, కొత్త పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహాయసహ కారాలు అందజేస్తుందని అమర్‌నాథ్ తెలిపారు. గడచిన మూడేళ్లలో రూ. 46,280 కోట్ల పెట్టుబడులతో 107 పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయని, తద్వారా కొత్తగా 70,606 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించగలిగామని తెలిపారు.

STATE GAZETTEE ANDHRA PRADESH
PART - 1 EXTRAORDINARY
PUBLISHED BY AUTHORITY

No. 12 ONGOLE 14-10-2022

Rc.G1/e.1703/2015 Dated : 04.10.2022

FORM - VII

U/s 19 (1) of the Act read with Sub Rule (1)-25

DECLARATION

Whereas it appears to the District Collector, Prakasam District, Ongole that a total extent of Ac 1.89 Cents of land is required in the Darsi Village of DARSI Mandal, Prakasam District for a public purpose i.e., for constructions of New Broad Gauge Railway Line between Nadikudi-Srikalahasthi Section at DARSI Village of DARSI Mandal, The District Collector, Prakasam District have been satisfied that the lands specified in the schedule below has to be acquired for public purpose, after having heard the objections of the persons interested and after due enquiry as provided U/s 15 of the Act. 30 of 2013 and that the Requiring Body Viz., i.e. Deputy Chief Project Manager, World Class Station Project, South Central Railway, Secunderabad through Government of A.P. has deposited the amount in full towards the cost of acquisition of the lands, the following declaration is made U/s 19 (1) of the Act. 30 of 2013 (Central Act 30 of 2013).

DECLARATION

Under section 19(1) of the Act, 30 of 2013 (Central Act 30 of 2013), The District Collector, Prakasam District hereby declares that the land/lands specified in the Schedule below and measuring Ac.1.89 cents be the same a little more of less, is/ are needed for a publice purpose, to wit for Construction of New Broad Gauge Railway Line between Nadikudi - Srikalahasthi Section at DARSI Village of DARSI Mandal.

SCHEDULE - Patta Lands

District : Prakasam Mandal : Darsi Village: Darsi

Sl. No	Survey No/ Sub. Division No.	Total Extent as per RSR/ FLR in Acs.	Classification Dry/ Jareeb/ Semi /Urban	Extent covered by SIA (Acs.)	Name of the Pattadar/ Enjoyer	Boundaries N	S	E	W	Details of Trees Structures etc, if any
1	2	3	4	5	6	7	8	9	10	11
1	735 /2	4.00	Patta	0.16	Chimma Rama Rao S/o China Tirumalaiah	399	736	735/ 2C	735 /2A	
2	403/ 4	0.01	Patta	0.01	Madasu Guravaiah S/o China abbaiah	381	396	403/2	393	
3	466/ 4	2.13	Patta	1.33	Kethanaboyina Thirupataiah S/o Venkata Pathi	465	455	467	466- 3B,4B	
			Patta	0.31	Kethanaboyina Chinna Venakataiah S/o Venkata Pathi	465	455	467	466- 3B, 4B	
4	1106/ 2A	0.91	Patta	0.08	Kamireddy Velugonda Reddy S/o Venkata Subba Reddy	110 6/1B 12	1105	1106/ 3	1106/ 2A22	
	Total			1.89						

As Plan of the land/lands is kept in the office of the Collector, Prakasam District, Ongole and Revenue Divisional Office, Kanigiri And may by inspected on any working day during office hours.

There are no families likely to be displaced due to land acquisition.

Mines of Coal, Iron stone, Slate or other minerals lying under the said land or any particular portion on the said land, except such parts of the mines and minerals which may be required to be dug or removed or used during the construction phase of the project for the purpose of which the land is being acquired, are not needed.

Sd/- A.S.Dinesh Kumar,
Collector & District Magistrate, Prakasam District, Ongole

ప్రభుత్వ ఆస్తుల రక్షణ బాధ్యత ప్రత్యేక రక్షణ దళానిదే

- ఏపీఎస్పీఎఫ్‌పై హోంమంత్రి తానేటి వనిత సమీక్ష

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్రంలోని వివిధ దేవాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, కోర్టులు, విమానాశ్రయాలు, ఇతర ప్రభుత్వ ఆస్తుల రక్షణకు ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఏపీఎస్పీఎఫ్) తీసుకుంటున్న చర్యలేంటని హోంమంత్రి తానేటి వనిత ప్రశ్నించారు. భద్రత బాధ్యత ప్రత్యేక రక్షణ దళానిదేనన్న మంత్రి ఆ విభాగం ఎదుర్కొంటున్న సంస్థాగత సవా ళ్ళు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని చెప్పారు. అదేవిధంగా ఏపీఎస్పీఎఫ్‌లో మహిళా సిబ్బంది నియా మకంపై చర్చ జరుగుతున్నందున త్వరలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుం టుందని స్పష్టం చేశారు. ఇకసమస్యలు, సవాళ్ళు, ఎస్‌ఐలకు పదోన్నతి, ఖాళీల భర్తీ, హెడ్ క్వార్టర్, డాగ్ స్క్వాడ్ ఏర్పాటు తదితర వాటికి సంబం ధించి వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సత్వర పరిష్కారానికి తగు చర్యలను తీసుకుంటామని చెప్పారు. సచివాలయంలోని రెండో బ్లాకులో బుధవారం మంత్రి ఎస్‌పీఎఫ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఏపీఎస్పీఎఫ్ కార్యకలాపాలు, పాలనావిభాగం బలోపేతం, ఉద్యోగుల సమస్యలు తదితర వాటికి సంబంధించి ఏపీఎస్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ సంతోష్ మెహ్రా, డీఐజీ బివి రామిరెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. దీంతో మంత్రి స్పందిస్తూ వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు. ఏపీఎస్పీఎఫ్‌లో పనిచేసే ఎస్ఐ కేడర్ ఉద్యోగికి 15 ఏళ్ళు దాటినా సిఐగా పదోన్నతి రావడం కష్టంగా ఉందని, ఎలాగైనా ప్రమోషన్లు సత్వరమే కల్పించే దిశగా సీఎంతో చర్చించనున్నట్లు మంత్రి తెలిపారు. అదే విధంగా ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ దృష్టి సారించనున్నట్లు చెప్పారు. సమీక్ష అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఏపీఎస్పీఎఫ్‌లో సుశిక్షితులైన అధికారులు, విజయవాడ, రాజమండ్రి, కర్నూలు, కడప విమానాశ్రయాలు, అసెంబ్లీ, హైకోర్టు, టీటీడీ, అన్నవరం, శ్రీశైలం, సింహాచలం, విజయవాడ ఇంద్రకీలాద్రి దేవాలయాల ఆస్తుల పరిరక్షణకు వీరు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారన్నారు.

సీబీఏ, ఎఫ్ఎ1 ప్రశ్నాపత్రాలను పాఠశాలలకు సీఆర్పీలు చేర్చాలి

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ డిమాండ్

అమరావతి,ఆంధ్రప్రభ: రాష్ట్రంలో 15 వేలకు పైన పాఠశాలలలో ఒకే టీచర్ పనిచేస్తున్నాడని, ఆ టీచర్ ప్రతిరోజు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయానికి వెళ్లి ప్రశ్నాపత్రాలు తెచ్చుకోవాలని డిసిసిబి అధికారులు సూచించండం అన్యాయంగా ఉందని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ పేర్కొంది. కొన్ని పాఠశాలలు మండల కేంద్రానికి 20 నుంచి 30 కిలోమీటర్ల దూరం కూడా ఉన్నవని, ఉపాధ్యా యుడు విద్యార్థులను వదిలి ప్రతిరోజు రెండు పూటలా ఏ విధంగా ప్రశ్నాపత్రాలు తెచ్చుకోవాలని ప్రశ్నించింది. ఈ విషయాన్ని మండల విద్యాశాఖ అధికారులు గమనించాలని, ప్రతి మండలానికి ప్రభుత్వం నలుగురు లేదా ఐదుగురు సిఆర్పిలను కేటాయించినది కనుక సిఆర్పిలు వారి పరిధిలోని పది పాఠశాలలకు ప్రశ్నాపత్రాలు చేరిస్తే ఏకోపాధ్యాయ పాఠశాలలకు ఇబ్బందులు లేకుండా ఉంటా యని తెలిపింది. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ ప్రతినిధి సిహెచ్ ప్రభాకర్ రెడ్డి బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు.

కుల గణనపై కేంద్రానికి సుప్రీం నోటీసులు

4 వారాల్లో అఫిడవిట్, 8 వారాల తర్వాత తదుపరి విచారణ

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను కులాలవారీగా చేపట్టాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, వైఎస్సార్సీపీ రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ధర్మాసనం, 4 వారాల్లో కేంద్ర ప్రభు త్వం అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. 8 వారాల అనంతరం తదుపరి విచారణ చేపట్టనున్నట్టు వెల్లడించింది. దామాషా పద్ధతిలో జన సంఖ్యను అనుస రించి వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు అమలు చేయడంతో పాటు చట్ట సభల్లోనూ ఓబీసీ రిజర్వేషన్లు వర్తింపజేయాలని పోరాడుతున్న ఆర్. కృష్ణయ్య బీసీల జన సంఖ్యను తేల్చాలంటే జనాభా లెక్కల సేకరణను కులాలవారీగా చేపట్ట డమొక్కటే పరిష్కారమని చెబుతున్నారు.

ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని కార్యాలయానికి పలుమార్లు వినతి పత్రాలు సమర్పించారు. బిహార్ సహా వివిధ రాష్ట్రాలు సైతం కులాలవారీగా జనాభా లెక్కల సేకరణ చేపట్టాలంటూ తీర్మానాలు చేశాయి. అయితే కేంద్రంలో పాలకులు మాత్రం ఇందుకు సుముఖంగా లేనట్టు తెలుస్తోంది. ఒకవేళ కులాలవారీగా జనాభా లెక్కలు కావాలని ఏ రాష్ట్రమైనా భావిస్తే, ఆ మేరకు ఆయా రాష్ట్రాల్లో జనగణన సమయంలో కులం తదితర వివరాలు సేకరించే వెసులుబాటు ఎలాగూ ఉంటుందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు నోటీసులకు కేంద్రం వైఖరి ఎలా ఉంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

సబ్బవరం-తుని మార్గాన్ని జాతీయ రహదారిగా మార్చండి

కేంద్ర మంత్రి గడ్కరీకి ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ విజ్ఞప్తి



న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: ప్రస్తుతమున్న జాతీయ రహదా రికి సమాంతరంగా తుని నుంచి నర్సీపట్నం, చోడవరం మీదుగా సబ్బవరం వరకు ఉన్న రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా మార్చాలని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన బుధవారం కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. ఈ సందర్భంగా తుని-సబ్బవరం రహదారిని 4 వరుసల జాతీ య రహదారిగా మార్చాలని కోరారు. ఈ అంశంపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపించిందని గడ్కరీకి గుర్తుచేశారు. 133 కి.మీ పొడవైన ఈ రహదారిని 4 వరుసలుగా విస్తరించి అభివృద్ధి చేసేందుకు రూ. 2,200 కోట్ల అంచనా వ్యయంతో సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక(డీపీఆర్) సిద్ధం చేసి కేంద్రానికి అందజేసినట్టు వెల్లడించారు. ఈ రహదారి నిర్మాణంతో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు లబ్ది చేకూరుతుం దని, ప్రస్తుతమున్న తుని-అనకాపల్లి-విశాఖపట్నం జాతీయ రహదారి మార్గానికి సమాంతరంగా భారీ వాహనాల రద్దీని తగ్గిస్తుం దని ఆయన సూత్రీకరించారు. తన విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి గడ్కరీ సానుకూలంగా స్పందించినట్టు ఈ భేటీ అనంతరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మీడియాకు చెప్పారు. తన ముందే నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్.హెచ్.ఏ.ఐ)తో పాటు సంబంధిత విభాగాల ఉన్నతాధి కారులను పిలిపించి మరీ ఈ అంశం గురించి మాట్లాడారని తెలిపారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి గడ్కరీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తదుపరి ఢిల్లీ పర్యటనలో ఈ అంశం గురించి ప్రధానితో కూడా చర్చిస్తారని వెల్లడించారు.

సీఎంఓ సమీపంలో మహిళ ఆత్మహత్యాయత్నం

- ఆరోపణలపై కాకినాడ పోలీసుల వివరణ
- ఇద్దరు కానిస్టేబుళ్లను తప్పించినట్లు ప్రకటన



అమరావతి,ఆంధ్రప్రభ: ముఖ్య మంత్రి క్యాంపు కార్యాలయంలో సమీపం లో ఓ మహిళా ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. కాకినాడకు చెందిన రాజుల పాటి ఆరుద్ర అనే వివాహిత బ్లేడుతో చేతి మణికట్టు కోసుకోవడం కలకలం రేపింది. వెన్నె ముకసమస్యతో బాధపడుతున్న తన కుమార్తె సాయిలక్ష్మీచంద్రను కాపాడాలని ముఖ్యమంత్రిని వేడు కునేందుకు వస్తే తనకు అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. అంతకు ముందు ఆరుద్ర ముఖ్య మంత్రి కార్యాలయంలోని స్పందన విభాగం అధికా రులను కలిశారు. కాని అసంతృప్తితో బయటకు వచ్చిన ఆమె ఆత్మహ త్యాయత్నం చేశారు. ఆమె కాకి నాడ పోలీసులు, పలువురు మీద వివిధ ఆరోపణలు చేశారు. కుమార్తె చికిత్స కోసం అన్నవరంలోని తన ఇల్లు అమ్మ కోనీ యకుండా మంత్రి దాడిశెట్టి రాజా గన్‌మెన్ బెది రింపులకు పాల్పడుతు న్నారని, సదరు గన్‌మెన్, మరో కానిస్టేబుల్‌పై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోలేదన్నారు. తన కుమార్తెను బతికించుకోవాలంటే రూ.2కోట్లు ఖర్చు అవు తుందని, సా యం చేయ కపోగా, ఆస్తి ని అమ్ముకునేందుకు అడ్డుపడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడుసార్లు చికిత్స చేయించినా నయం కాకపోవడం తో కుమార్తె వైద్యం కోసం అన్నవరం లోని ఇంటిని అమ్మేలాని ప్రయత్నిస్తే ఇద్దరు కానిస్టేబుళ్లు అడ్డుపడి రూ.40 లక్షల ఇంటిని రూ.10 లక్షలకు తమకే విక్రయించాలని వేధిస్తున్నా రని, దీంతో కాకినాడ స్పందనలో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. కాగా సీఎం సహాయనిధి ద్వా రా సాయం కోసం అడిగేం దుకు మంగళ వారమే సీఎంఓకు రాగా ముఖ్యమంత్రి అవార్డుల కార్యక్రమంలో ఉన్నా రని తెలిసి అక్కడకు వెళ్ళింది . అధికారులు అను మతిం చనందునతిరిగి సీఎంఓకు వచ్చింది. కాగా ఆరుద్ర ఆరోప ణలపై కాకినాడ పోలీసులు స్పందిం చారు. ఆరుద్ర నివాసం వద్ద పొరుగు వారైన న్యా య వాది రాజాల చిట్టిబాబు, ముత్యా లరావు, మెరపల శివ, మెరపల కన్నయ్యలపై ఆమె సెప్టెంబర్ 12న కాకినాడ స్పందనలో పిటిషన్ ఇవ్వగా కేసు నమోదు చేసిన ట్లు వివరణ ఇచ్చారు. ఇల్లు అమ్మకం విషయంలో రెండు వ ర్గాలు మధ్య వైరం కొనసాగుతున్న నేపథ్యంలో శివ, కన్న య్యాల తల్లి చిన్నమ్మ ఫిర్యాదు మేరకు అన్నవరం పోలీసులు ఆరుద్ర, భువనేశ్వర్, భీమన్నలపై కేసు నమోదు చేశామని, రెండు కేసులు దర్యాప్తులో ఉన్నందున ఆరుద్ర కేసుపై ప్రత్య ర్థులు హైకోర్టుకెళ్ళి స్టే పొందారని, ఈక్రమంలో ఇరు వర్గా లకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించడం తోపాటు ఆరుద్ర ఫిర్యాదుపై మంత్రి గన్‌మెన్ మెరపల కన్న య్య అక్కడి నుంచి తప్పించి హెడ్ క్వార్టర్‌కు పంపా మని, అలాగే మె రపల శివను ఇంటిలిజెన్స్ నుంచి వెనక్కు పంపుతూ చర్యలు తీసుకున్నామని ఈరెండు కేసులు ప్రస్తుతం దర్యాప్తులో ఉన్నట్లు కాకినాడ పోలీసులు వివరణ ఇచ్చారు.

NELCAST LIMITED

CIN : L27109AP1982PLC003518

Regd. Office: 34, Industrial Estate, Gudur - 524 101. **Tel:** 08624 - 251266.
Fax: 08624 - 252066. **Wesite:** www.nelcast.com **Email:** nelcast@nelcast.com

30 సెప్టెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరం కొరకు ఆడిట్ చేయని స్వతంత్ర & ఏకీకృత ఆర్థిక ఫలితాల యొక్క నివేదిక

(₹ లక్షలలో)

క్ర సం.	వివరాలు	స్వతంత్ర: ముగిసిన 3 నెలలు 30.09.2022	30.06.2022	30.09.2021	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2022	30.09.2021	ముగిసిన సంవత్సరం 31.03.2022	ఏకీకృత: ముగిసిన 3 నెలలు 30.09.2022	30.06.2022	30.09.2021	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2022	30.09.2021	ముగిసిన సంవత్సరం 31.03.2022
		ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేసినవి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేయనివి	ఆడిట్ చేసినవి
1	కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం	33166.13	29955.10	24202.15	63121.23	43028.00	93674.35	33166.13	29955.10	24202.15	63121.23	43028.00	93674.35
2	నికర లాభం పన్నుకు ముందు సాధారణ కార్యకలాపాలు మరియు అసాధారణ అంశాల నుండి*	1631.40	1088.18	465.75	2719.58	783.60	1904.99	1631.40	1088.18	465.75	2719.58	783.60	1904.99
3	నికర లాభం పన్నుకు తరువాత సాధారణ కార్యకలాపాలు మరియు అసాధారణ అంశాల నుండి*	1215.03	776.60	336.42	1991.63	538.92	1422.47	1215.03	776.60	336.42	1991.63	538.92	1422.47
4	పన్ను తరువాత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం	1188.84	757.89	307.23	1946.73	500.76	1332.39	1188.84	757.89	307.23	1946.73	500.76	1332.39
5	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 2/- చొప్పున పూర్తిగా చెల్లించినది)	1740.02	1740.02	1740.02	1740.02	1740.02	1740.02	1740.02	1740.02	1740.02	1740.02	1740.02	1740.02
6	ఇతర ఈక్విటీ (ఆడిట్ చేసిన ఆస్తి అప్పుల పట్టికలో చూపిన విధంగా)						42427.85						42427.85
7	ప్రతి వాటా ఆర్జనలు రూ. 2/- చొప్పున (త్రైమాసికాల కొరకు ఇపిఎస్ వార్షీకరించబడనిది) బేసిక్	1.40	0.89	0.39	2.29	0.62	1.64	1.40	0.89	0.39	2.29	0.62	1.64
	డైల్యూటెడ్	1.40	0.89	0.39	2.29	0.62	1.64	1.40	0.89	0.39	2.29	0.62	1.64

గమనిక :

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజ్‌లతో దాఖలు చేయబడిన ఆర్థిక ఫలితాల యొక్క సవివర నమూనా యొక్క సారాంశం పైన తెలుపబడినది. త్రైమాసిక / వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్లు: www.bseindia.com మరియు www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ www.nelcast.com పై లభించును.

* కంపెనీ వారికి పై కాలాలలో నివేదించదగిన ఏవేని అసాధారణ అంశాలు ఏవీ లేవు.

For Nelcast Limited

Place : Chennai
Date : 02.11.2022

P. Deepak
Managing Director